క్లుప్తంగా

క్రిస్మస్ కానుకల పంపిణీ

పెదముత్తేవి(మొవ్వ): క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కానుకలను పెదముత్తేవిలోని దైవ సహాయకులకు మంగళవారం అందజేశారు. గ్రామంలో 10 మంది దైవ సహాయకులకు ఎంపీపీ కొండేటి ఇందిర, ఎంపీటీసీ ఉప్పలపాటి జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, కేడీసీసీ డైరెక్టర్, పార్టీ నాయకులు కాకర్ల శివకుమార్(చిట్టిబాబు) చేతుల మీదగా అందజేశారు.

హైస్కూల్‌లో ఫిజియోథెరఫీ

మండవల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫిజియోథెరఫీ క్యాంపును ఫిజియోథెరఫిస్ట్ కె సునీత ఆధ్వర్యంలో జరిగింది. ఫిజియోథెరఫిస్ట్ సునీత ప్రత్యేక అవసరాల పిల్లల్లో నడక సక్రమంగా రాని వారికి పరీక్షలు నిర్వహించి వారు నడవడానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. ఈ శిబిరానికి 8 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వచ్చినట్లు తెలిపారు. హెచ్ఎం ప్రసాద్, ఐఈఆర్పీలు టి.అరుణకుమారి, వసంత పాల్గొన్నారు.

యువతలో క్రీడాస్ఫూర్తిని నింపాలి



ముదినేపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రాపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జరిగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు యువతను ఉత్సాహపరచాలన్నారు. సదస్సులో ఎంపీడీవో పీ మల్లీశ్వరీ, ఎంపీటీసీల సభ్యులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిల్టర్‌బెడ్ల ఏర్పాటు



మండవల్లి: మండలంలోని పెరికెగూడెంలో జలజీవన్ మిషన్ నిధులు రూ. 40 లక్షలతో జరుగుతున్న పనుల్లో భాగంగా సర్పంచ్ పెరుమాళ్ల పద్మ మంగళవారం ఫిల్టర్‌బెడ్ పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి జగనన్న కాలనీతో పాటు గ్రామంలోని వారికి సైతం పైపు ద్వారా తాగునీరు అందజేయనున్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు పెరుమాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి వితరణ



గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో భీమేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో వితరణ అందజేస్తున్నట్లు ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం మంగళవారం తెలిపారు. పట్టణానికి చెందిన మర్రాడపు నాగమణి అమె తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు-సరోజినిల జ్ఞాపకార్థం రూ.లక్ష 116, బి.వెంకట సాయిరామసుబ్రహ్మణ్యశర్మ వారి తల్లిదండ్రులు సీతామహాలక్ష్మి- పేరయ్య శాస్త్రుల జ్ఞాపకార్థం రూ.10 వేల 116, వారి బంధువుల పేరుపై రూ.10 వేల 116 అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాంబాబు, సభ్యులు జ్యోతుల శ్రీనివాస్, టీఎస్.సాంబశివరావు పాల్గొన్నారు.

బీమా సాయం



గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం రుద్రపాక గ్రామానికి చెందిన ఎం.వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రుద్రపాక పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.10 వేలను మంగళవారం అందజేశారు. మృతుడికి బీమా కింద ఈ మొత్తాన్ని అందజేశారు. మిగిలిన మొత్తం త్వరలోనే అందజేస్తామని సొసైటీ చైర్మన్ గుత్తా రామకృష్ణ తెలిపారు. సొసైటీ కార్యదర్శి పోటీమెట్ల సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాలు నెరవేర్చిన జగన్ మళ్లీ సీఎం కావాలి

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- తాడంకిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: ఎన్నికల వాగ్దానాలను అన్నింటినీ నెరవేర్చారు కాబట్టే రాష్ట్రానికి మళ్లీ జగన్ కావాలని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. తాడంకి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సచివాలయాన్ని సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడారు. సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మి, పార్టీ నేత యేనుగ మస్తాన్‌రావుతో గ్రామాభివృద్ధిపై చర్చించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. గ్రామానికి డీబీటీ కింద రూ. 19.63 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.4.23 కోట్లు మొత్తంగా రూ. 22.93 కోట్లు గ్రామానికి లబ్ధి జరిగిందన్నారు. సభలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ తుపాను ముంపు తొలగగానే తాడంకిలో పేదలకు ఇళ్లస్థలాల లే అవుట్‌కు రహదారిని నిర్మించి లబ్దిదారులకు పట్టాలను అందజేస్తామన్నారు. తాడంకిలో గడిచిన 30 ఏళ్లలో జరగని అభివృద్ధి వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిందన్నారు. తుపానుతో నష్టపోయిన ప్రతి రైతునీ ఆదుకునేలా మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఇప్పటికే 80 శాతానికిపైగా ధాన్యం మిల్లులకు తరలించామని, మిగిలిన 20 శాతం కూడా తరలించేలా సూచనలు ఇచ్చామన్నారు. కోత కోసి, పనల మీద ఉన్న పంటను సైతం పంట నష్టం అంచనాల్లో నమోదు చేసేలా సీఎం ఆదేశాలు జారీ చేశారని వివరించారు. మినుము విత్తనాలు సబ్సిడీపై అందించేలా చర్యలు చేపట్టామన్నారు. సంక్రాంతికి పరిహారం అందుతుందన్నారు.

లోకేష్ పాదయాత్ర మొక్కుబడే..

లోకేష్ పాదయాత్రకు జనాదరణ లేకపోవటంతో అర్థాంతరంగా ముగించుకుంటున్నారని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఎద్దేవా చేశారు. టీడీపీ ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా రైతులపై ఓట్ల రాజకీయం చేయటం మానుకోవాలన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసన్నారు. నియోజకవర్గంలో మట్టి, ఇసుక, ఉద్యోగాల పేరుతో పేదలను దోపిడీ చేసిన ఘనత వర్ల కుటుంబానికే దక్కుతుందన్నారు. అనంతరం పాస్టర్లకు దుస్తులను పంపిణీ చేశారు. ఎంపీడీఓ విఠల్‌పాల్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఏఓ గణేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు బొర్రా చినబాబు, గౌడ, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్‌లు శొంఠి వెంకటేశ్వరరావు, కంభపు రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, కార్యదర్శి బి.సునీత పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

ముదినేపల్లి రూరల్: మండలంలోని వణుదుర్రులో 'ఏపీకీ జగనన్నే ఎందుకు కావాలంటే'.. కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ గ్రామ ప్రజలతో మాట్లాడారు. సంక్షేమంతో పోటీగా అభివృద్ధి పనులు చేపడుతూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింపజేస్తున్న జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. తొలుత గ్రామంలోని వైఎస్సార్ సీపీ పతాకాన్ని, సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ చిన్నం సుగుణబాబు, ఎంపీటీసీ గుమ్మడి వెంకటేశ్వరరావు, ఈడే నాగమణి, పార్టీ నాయకులు మోట్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, లేళ్ళ ఆంజనేయులు, రాచూరి కుమార్, సాక్షి సాయిబాబు, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలి

కలిదిండి: మండలంలోని మట్టిగుంట సచివాలయం వద్ద మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో రూ.12.23 కోట్లతో సంక్షేమ పథకాలు అందించి, గ్రామాన్ని అభివృద్ధి పరిచిన ఘనత సీఎం జగన్ దే అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ బోర్డును ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సీనియర్ నాయకులు కొల్లాటి సత్యనారాయణ, సర్పంచ్‌లు మసీముక్కుల మారుతి ప్రసన్న, మహాదేవ విజయబాబు, మోకా లక్ష్మి, ఎంపీటీసీలు ఇమ్మానేని లక్ష్మణరావు, బాలు, ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, ముద్దం గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమం మంగళవారం స్థానిక 12వ వార్డు యానాదుల కాలనీలో జరిగింది. మున్సిపల్ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వార్డులోని 3,442 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.9 కోట్ల 43 లక్షల 95 వేల 518, 1,794 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.6 కోట్ల 13 లక్షల 83 వేల 562, మొత్తం రూ.15 కోట్ల 57 లక్షల 79 వేల 80, ఖర్చుచేసినట్లు నేతలు వివరించారు. అందుకే జగనన్న ప్రభుత్వం మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషన్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వార్డు ఇన్‌చార్జి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి, షేక్ బాజీ, కృష్ణమోహన్, రేమల్లి నీలాకాంత్, నాని తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం అని ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి అన్నారు. పల్లెకు పోదాం కింద విన్నకోటలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం జగనన్నే రావాలి

కైకలూరు: మండలంలోని వేమవరప్పాడు గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే'.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అడవి వెంకటకృష్ణ మోహన్ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి, పార్టీ జెండాను ఎగరవేశారు. ఇంటింట ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ కురెళ్ళ బేబీ, మండల పార్టీ అధ్యక్షుడు భట్రాజు శివాజీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, సర్పంచ్ నున్న రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ బోడావుల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



లోకుమూడిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పెద్దిరెడ్డి తదితరులు



మట్టిగుంటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, పార్టీ నాయకులు



గుడివాడ 12వ వార్డులో బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



సదస్సులో మాట్లాడుతున్న పాలేటి చంటి



వేమవరప్పాడులో పార్టీ జెండాను ఎగరవేస్తున్న నాయకులు



వణుదుర్రులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు

నిస్వార్థ సేవలందించిన ఘనత వైఎస్సార్‌సీపీదే



పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

పెదముత్తేవి(మొవ్వ): అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే చెందుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం పెదముత్తేవి గ్రామంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గ్రామ ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల బోర్డును ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. సమావేశంలో ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ మాట్లాడారు. ఎంపీపీ కొండేటి ఇందిర, గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి నాగజ్యోతి, ఎంపీటీసీ ఉప్పలపాటి జ్యోతి, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, గ్రామ సచివాలయాల కన్వీనర్లులతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాల అమలు జగన్‌కే సాధ్యం

మండవల్లి: మండలంలోని లోకుమూడిలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సచివాలయం వద్ద ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము) తొలుత గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని, సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్‌లు కరేటి నాగమణి, తలారి ధనలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ టీకే వెంకటరమణ, కార్యదర్శి ఎం.కొండలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

క్రీస్తు ఆశీర్వాదాలు అందరిపై ఉండాలి



పాస్టర్లతో కలసి కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: ఏసు క్రీస్తు ప్రభువు ఆశీర్వాదములు ప్రతి కుటుంబంపై ఉండాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండల స్థాయిలో ఐక్య గ్రాండ్ క్రిస్మస్ మహోత్సవం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డీఎన్నార్ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభువును స్తుతిస్తూ క్యాండిల్‌ను వెలిగించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును పాస్టర్లతో కలసి కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గా రాణి, కట్టా నాగలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు గద్దె ఆనంద్ కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, సీనియర్ నాయకులు కె.సత్యనారాయణ, సర్పంచ్‌లు సాన మీనా సరస్వతి, గండికోట ఏసుబాబు, వాక్ బోర్డు సభ్యులు చాన్ బాషా, వురా శ్రీధర్, మోక రామకృష్ణ, బొమ్మిడి జనార్దనరావు, ముద్దం గాంధీ, పామర్తి సత్యనారాయణ, బోడిగడ్ల కిషోర్, బిషప్ డాక్టర్ స్టీవెన్, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శులు డాక్టర్ జాన్‌విక్టర్, పాట్రిక్ పాల్, మండల పరిధి పాస్టర్లు, దైవజనులు, సంఘ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



తోట్లవల్లూరు: మిచాంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న పంటల నమోదును ప్రారంభించినట్లు ఎంఏవో జి.నాగేశ్వరరావు తెలియజేశారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1800 ఎకరాల్లో వరి, అరటి, కూరగాయలు, మినుము పంటల నమోదు పూర్తయినట్లు నాగేశ్వరరావు చెప్పారు. రైతులు రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సబ్‌జైలును సందర్శించిన జడ్జి



ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి వీవీఎన్ వెంకటలక్ష్మి

కై కలూరు: ఖైదీలు విచక్షణతో నడుచుకోవాలని, తిరిగి నేరాలకు పాల్పడకుండా సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ వీవీఎన్ వెంకటలక్ష్మి అన్నారు. సబ్ జైలును ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాల, జైలు పరిసరాలను పరిశీలించారు. అనంతరం వివిధ కేసుల్లో రిమాండ్‌లో ఉన్న ఖైదీలతో ముచ్చటించారు. వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు నేరప్రవృత్తిని మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి.పవన్‌కాంత్, డి.శివప్రసాద్, ఏ.రాంబాబు, జైలు సూపరింటెండెంట్ బి.అప్పారావు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ చిత్రపటం ఆవిష్కరణ

గుడివాడ టౌన్: స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. బాబూ జగ్జీవన్‌రామ్ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు గుడివాడ సుమిత్ర కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చిత్రపటాన్ని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కె.కిరణ్‌కుమార్, కె.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం


■ క్రైమ్ రేటు అదుపులో ఉండాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

పామర్రు: గుడివాడ డీఎస్పీ టీ శ్రీకాంత్ పామర్రు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం వార్షిక తనిఖీ చేశారు. ఎస్ఐ ,సీఐ స్టేషన్‌లోని రికార్డులను రిజిస్టర్లను, స్టేషన్ క్రైమ్‌రేటుని, పాత ఖైదీల వివరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ క్రైమ్‌రేటు ఎల్లప్పుడు అదుపులో ఉంచాలని సూచించారు. గ్రామాల్లో నిరంతరం బీటును నిర్వహించి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు తగ్గించేలా కృషి చేయాలన్నారు. సీఐ సుభాకర్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

■ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

గుడివాడ టౌన్: ప్రజలు ఓటుహక్కు వినియోగంపై అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక 36వ వార్డు, అల్లంబడి తదితర ప్రాంతాల్లో ఈవీఎం, వీవీ ప్యాట్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఎలక్షన్ డీటీ లోకరాజు, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

■ 'జల్‌జీవన్' పనులకు భూమిపూజ

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం జనార్దనపురం గ్రామంలో జల్‌జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్ పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. గ్రామ సర్పంచ్ దారం మరియమ్మ, వైస్ ఎంపీపీ కొప్పుల జయరాజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) కృషితో నిధులు మంజూరు చేసిందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రూపేష్, కార్యదర్శి కె. రామ్మోహనరావు, అధికారులు పాల్గొన్నారు.

■ పొలాలను పరిశీలించిన గుడివాడ ఆర్డీవో

గుడివాడ టౌన్(నందివాడ): రైతు పండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. మంగళవారం నందివాడ మండలంలోని చేదుర్తిపాడు, పుట్టగుంట, చినలింగాల తదితర గ్రామాల్లో తుపాను వలన దెబ్బతిన్న వరిపొలాల్లో ఆమె పర్యటించి, పంట నష్టాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యం, రోడ్లపై ఆరబోసిన ధాన్యపు రాసులను ఆమె చూశారు. రైతుకు కావలసిన సంచుల పంపిణీ, ధాన్యం మిల్లులకు తరలించేందుకు కావలసిన వాహనాల సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ మాట్లాడుతూ రైతులకు ఏ విధమైన నష్టం కలుగకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఏ ఒక్కరినీ విడిచి పెట్టకుండా సర్వే జరగాలన్నారు. పూర్తిగా ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంఏవో భానుప్రకాష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పొలాల్లో పర్యటిస్తున్న గుడివాడ ఆర్డీఓ, అధికారులు

■ ఘనంగా కార్తిక దీపార్చన

కురుమద్దాలి(పామర్రు): మండలంలోని కురుమద్దాలి గ్రామంలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులు కార్తిక దీపాలను పలు రకాల ఆకృతుల్లో వెలిగించారు. ఆలయ అర్చకుడు తోలేటి పిచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఈవో సలాది వెంకట సుబ్బారావు, తోలేటి రవి సత్యప్రసాద్, తోలేటి శ్రీనివాసరావు, మహేష్ పాల్గొన్నారు.

■ గ్రామీణ తపాలాఉద్యోగుల సమ్మె

మండవల్లి: గ్రామీణ తపాల ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కై కలూరు సబ్ డివిజన్ పరిధిలోని కైకలూరు, మండవల్లి, పల్లెవాడ, కోరుకొల్లు, కలిదిండి, పెదగొన్నూరు, బంటుమిల్లి సబ్ పోస్టాఫీసుల్లో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకులు మంగళవారం నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. జీడీఎస్ కామ్రేడ్స్‌నారాయణరావు, ఈ.రత్నాకరరావు, జి.లాజరు, ఎంఎస్.స్వామి, రహమత్‌ఖాన్, అన్వేష్, ధనుష్, పాల్‌బాబు, గాయత్రి, రజిత పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. యూనియన్ డివిజన్ సెక్రటరి సురేష్, అధ్యక్షుడు సీహెచ్‌వీ ప్రసాదు, ఇ.రత్నారావు, సభ్యులు చలపతి కుమార్, జి.లాజరు,నారాయణరావు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

■ సచివాలయాలకు క్రీడాకిట్లు పంపిణీ

పామర్రు: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని సచివాలయాలకు క్రీడా కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 'ఆడుదాం ఆంధ్రా' అన్నారు. వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, తాడిశెట్టి శ్రీనివాసరావు, పీరత్నకుమారి, రాజ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, గ్రామ సర్పంచ్‌లు కె.కస్తూరి, విజయభారతి, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలంలో సచివాలయాలకు క్రీడా సామగ్రిని అందజేసినట్లు ఎంపీపీ పెయ్యల ఆదాం మంగళవారం తెలిపారు. 'ఆడుదాం ఆంధ్రా' క్రీడల సామగ్రిని పంపిణీ చేశారు. తహసీల్దార్ వి.భవన్నారాయణ, నాగేశ్వరరావు, ఏఓ కె.కోటేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, పీడీ జె.శ్రీనివాస్, కార్యదర్శులు, నాయకులు కందుల నాగరాజు పాల్గొన్నారు.

వీరాంజనేయుడికి విశేష అభిషేకాలు

పామర్రు: ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో కార్తిక మాసం చివరి మంగళవారం కావడం వలన ఆలయంలో స్వామికి విశేషంగా పూజలు చేశారు. తొలుత ఆలయంలో స్వామికి పంచామృతాలతో, ఆవు పాలతో ప్రత్యేకంగా అభిషేకాలను నిర్వహించారు. శత సహస్రనామాలతో నాగవల్లీలతో పూజను ఘనంగా నిర్వహించారు. వాహనాలకు పూజలు చేయించుకున్నారు. అర్చకులు గ్నిహోత్రం రామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆల య కమిటీ చైర్మన్ మట్టా పూర్ణచంద్రరావు,ఈవో సత్యవతి పాల్గొన్నారు.